# మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్



బండికి ఘనస్వాగతం పలుకుతున్న సదాశివునిపాలెం బీఆర్ఎస్ నాయకులు

- ప్రజాసమస్యల పరిష్కారమే ఆయన ధ్యేయం
- నిరంతర సేవకుడు సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి



మాట్లాడుతున్న బండి పార్థసారథిరెడ్డి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 11 : ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని నారాయణపురం, సిద్ధారం, గౌరిగూడెం, సదాశివునిపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బండికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడుసార్లు సత్తుపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సండ్ర నిజమైన ప్రజాసేవకుడని... ప్రతి గ్రామంలో వందలసార్లు పర్యటించి ఆయా గ్రామాలకు కావాల్సిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించి నియోజకవర్గాన్ని అభివృద్ధిబాటలో నడిపించారన్నారు. సీఎం కేసీఆర్, మంత్రుల వద్దకు వెళ్లి నియోజకవర్గానికి కావాల్సిన వందలకోట్ల రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సండ్రకు దక్కిందన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నిరంతరం ప్రజల సేవకోసం తపించే వ్యక్తి సండ్ర అని, అటువంటి ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. దళితబంధు, బీసీ చేయూత నిరంతర ప్రక్రియ అని, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రతిఒక్కరికీ దళితబంధు, బీసీ చేయూత అందుతాయని స్పష్టం చేశారు. ఎన్నికల జిమ్మిక్కులని ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, ముఖ్యమంత్రి అలాంటి జిమ్మిక్కులు చేయరని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి కేసీఆర్ అన్నారు. సదాశివునిపాలెం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి చేయూత అందించాలని కోరగా భవన నిర్మాణానికి ఖర్చయ్యే సగం నిధులు తానే భరిస్తానన్నారు. అదేవిధంగా గ్రామం నుంచి వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవేకు అండర్ పాస్ ఎత్తు పెంచడంపై కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడతానన్నారు. తొలుత గ్రామానికి వచ్చిన ఎంపీ బండికి ఆయా గ్రామాల ప్రజలు కోలాటాలు, మేళతాళాలు, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తుమ్మూరు సరస్వతి, దేశిరెడ్డి రంగారెడ్డి, నల్లంటి ఉదయలక్ష్మి, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, హరికృష్ణారెడ్డి, దాసరి ప్రభాకర్‌రెడ్డి, గొర్ల సంజీవరెడ్డి, అప్పారావు, సత్యనారాయణరెడ్డి, మోరంపూడి ప్రసాద్, ప్రభాకర్, కాలినేని వెంకటేశ్వరరావు, తుమ్మూరు ప్రతాపరెడ్డి, తుంబూరు దామోదరరెడ్డి, మందపాటి సూర్యప్రకాశ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, కర్నాటి భద్రం, రవి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

# మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం..

- కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం
- రాజకీయ లబ్ధికోసమే భట్టి విక్రమార్క ఆరాటం
- బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

మధిర రూరల్, నవంబర్ 11: మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దామని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. మధిర మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి మాటూరుపేట, నాగవరప్పాడు, సిద్ధినేనిగూడెం, సైదల్లిపురం, నిధానపురం, దెందుకూరు, ఖమ్మంపాడు, తొండలగోపవరం, చిలుకూరు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే మధిర నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ప్రతి గ్రామంలోనూ సీసీ రోడ్లు నిర్మించామని, మౌలిక వసతులు కల్పించామని అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే అయిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాత్రం తన రాజకీయ లబ్ధి కోసం ఆరాటపడుతున్నారని, అందుకోసమే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వచ్చే భట్టివిక్రమార్కకు ఇక విశ్రాంతి ఇద్దామని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఒకసారి అవకావం ఇవ్వాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు రావూరి శివనాగకుమారి, తోక రాజరాజేశ్వరి, గుర్రాల పెద్దనాగిరెడ్డి, బాదా కృష్ణారెడ్డి, వెంపటి మరియమ్మ, పింగళి వెంకటరామిరెడ్డి, దొండపాటి రుక్మిణమ్మ, ఆత్మకమిటీ చైర్మన్ గుర్రం రామారావు, బంధం శ్రీనివాసరావు, మెండెం లలిత, దొండపాటి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, కటికల వెంకటసత్యనారాయణరెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, శీలం వెంకటరెడ్డి, కూన నరేందర్‌రెడ్డి, చావా వేణు, రావూరి రామారావు, కరివేద సుధాకర్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మెండెం వెంకన్న, అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి, జిల్లేపల్లి బాబురావు, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

మధిరరూరల్, నవంబర్ 11 : మండలంలోని నిధానపురంలో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు సమక్షంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కనపర్తి సామేలు, కనపర్తి శ్రీనివాసరావు, కనపర్తి రుబేను, పగిడిపల్లి ఈలయ్యతో పాటు పలుకుటుంబాలు సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కమల్‌రాజు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎర్రుపాలెంలో...



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కమల్‌రాజు

ఎర్రుపాలెం, నవంబర్11: మండలంలోని చొప్పకట్లపాలెంలో కాంగ్రెస్ నుంచి 50 కుటుంబాలు, తక్కెళ్లపాడులో 15 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, నాయకులు మొగిలి అప్పారావు, రామకోటయ్య, మూల్పూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, బాలరాఘవరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, తలపుల విజయ్‌బాబు, తుపాకుల నాగేశ్వరరావు, సుదీర్, భాస్కర్, కూరపాటి నాగేశ్వరరావు, శిరీష, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న ఓటు వేయాల్సిందే..

### ఓటు అవగాహనపై టీఎస్ఎస్ కళాజాత

వైరాటౌన్, నవంబర్ 11 : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబందాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి నలగాటి సుధాకర్‌రావు టీఎస్ఎస్ కళాబృందం పల్లిపాడు, లాలాపురం, శాంతినగర్ కాలనీ, బీసీ కాలనీ, సోమవరం, దుద్దెపూడిలో శనివారం ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాముఖ్యతపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జాన్, కోటి గీతాలు ఆలపించారు. ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దీనిని అమ్ముకోవద్దంటూ ఓటు అంటే కరెన్సీ నోటు కాదంటూ మాచర్ల కృష్ణ, జ్యోతి పాడే పాటలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. నియోజకవర్గంలో పది రోజులపాటు ఓటర్లను చైతన్యం చేస్తుందని, టీఎస్ఎస్ టీం కోఆర్డినేటర్ మిమిక్రీ సుధాకర్ తెలియజేశారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

## వైరాలో దీపావళి సందడి



వైరాటౌన్, నవంబర్ 11 : నియోజకవర్గ కేంద్రమైన వైరాలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పటాకుల దుకాణాలను ఏర్పాటు చేశారు. నివాస ప్రాంతాలకు దూరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వైరా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. సుమారు వైరాలో 16 దుకాణాలను ఏర్పాటు చేశారు. వాటి వద్ద ఎప్పటికప్పుడు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రజలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు పటాకులు విక్రయిస్తున్నారు.